


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ శ్రీచక్ర న్యూస్ టీవీని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్, షేర్ చేయండి.


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY





సంపుటి 7 | సంచిక 338 | కర్నూలు | సోమవారం, 22 ఏప్రిల్ 2024 | పేజీలు 05 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad









## ఎన్నికల యుద్ధంలో మంత్రాలయంలో..

# గెలుచేదెవరు..?



బాలనాగిరెడ్డి
వర్సెస్
రాఘవేంద్ర రెడ్డి
హోరా..
హోరి
ప్రచారం

మంత్రాలయం, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :

మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో ఎన్నికల వేడి ప్రజల్లో కాక రేపుతుంది. ఈ ఎన్నికల యుద్ధంలో.. మంత్రాలయంను గెలిచేది ఎవరంటూ.. ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, పెద్దకడుబూరు, మంత్రాలయం మండలాల్లో వైసీపీ, ఉమ్మడి టీడీపీ అభ్యర్థుల ప్రచారం హోరా హోరిగా జరుగుతోంది. ఈ ఎన్నికల యుద్ధంలో ఎవరు విజేతలో తెలియాలంటే జూన్ 4వ తేదీ వరకు వేచి చూడాల్సిందే. ఒక సారి టీడీపీ టికెట్ తరుపున, రెండు సార్లు వైసీపీ టికెట్ పై గెలిచి మూడు సార్లు హాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నాల్గవ సారి కూడా విజయ భేరి మోగించేందుకు సిద్ధం అంటున్నారు .అయితే దివంగత నేత సీనియర్ నాయకులు, కేడీసీసీ మాజీ చైర్మన్ మాధవరం రామిరెడ్డి తనియులు ఉమ్మడి టీడీపీ అభ్యర్థి నల్లగౌను మాధవరం రాఘవేంద్ర రెడ్డి మొదటి సారి ఎన్నికల బరిలో రంగ ప్రవేశం చేసి, తనదైన స్టైల్లో నియోజకవర్గంలో దూసుకు పోతూ యుద్ధానికి సంసిద్ధం అంటున్నారు. ఇప్పటి వరకు ఉన్న ద్విముఖ రణ రంగం పోటీల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో మరీ. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి నాల్గో సారి నియోజకవర్గంలో తన పట్టను నిలుపుకునేందుకు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పెద్ద సోదరులు వై. సీతారామి రెడ్డి,ఆయన తనయుడు వై. ప్రదీప్ రెడ్డి, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కుమార్తె ప్రియాంక రెడ్డి, వారి సతీమణులు, బంధువులు, వైసీపీ మండల నాయకులు , కార్యకర్తలు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నవరత్నాల్లో భాగంగా సంక్షేమ పథకాలను వివరిస్తూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో దూసుకు పోతున్నారు. కూటమి ఉమ్మడి టీడీపీ అభ్యర్థి ఎన్. రాఘవేంద్ర రెడ్డి కూడా ప్రత్యర్థులకు దీటుగా తమ్ముళ్ళు ఎన్. రఘునాథ్ రెడ్డి, ఎన్. రామకృష్ణారెడ్డి తో పాటు సీనియర్ నాయకులు పెద్దకడుబూరు రమాకాంత్ రెడ్డి, బసలదొడ్డి ఈరన్న, కౌతాళం సీనియర్ నాయకులు చూడి లింగయ్య, ఆయన కుమారుడు సురేష్ నాయుడు, అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి బంధువులు కోసిగి ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి తదితర మండలాల నాయకులు, కార్యకర్తల తో కలసి టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళి భీకరంగా ప్రచారం చేపట్టారు. ఈ హోరా హోరి యుద్ధంలో గెలుపు ఓటమిలు ఎవరిని వరిస్తాయో వేచి చూడాల్సిందే మరి..

## బీ ఫారమ్ అందుకున్న

# టి.జి భరత్

కర్నూలు, ఏప్రిల్ 21(శ్రీచక్ర):

కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ బీ ఫారమ్ అందుకున్నారు. ఆదివారం ఉండవల్లిలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసంలో చంద్రబాబు చేతుల మీదుగా బీ ఫారమ్ తీసుకున్నట్లు టి.జి భరత్ తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కృషి చేస్తానని ప్రమాణం చేశానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం నేతలందిరినీ కలుపుకొని సమిష్టిగా కష్టపడతానని టి.జి భరత్ పేర్కొన్నారు.




# బీ ఫారం తీసుకున్న ప్రతి అభ్యర్థి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి: చంద్రబాబు

రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి ఏం చేసాడో చెప్పుకోలేకే డ్రామాలకు తెరతీస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. పెన్షన్ల విషయంలో జగన్ చేసిన కుట్రలు, ఆడిన గులకరాయి డ్రామాను ప్రజలు ఛీ కొట్టారన్నారు. ప్రజాగళానికి వస్తున్న స్పందనే జగన్ పతనాన్ని చాటిచెప్తోందన్నారు. పార్లమెంట్, శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులకు చంద్రబాబు ఇవాళ ఉండవల్లిలోని తన నివాసంలో బీ ఫారాలు అందించారు. శ్రీకాకుళం జిల్లా నుండి మొదలు పెట్టి వరుసగా జిల్లాల వారీగా అభ్యర్థులకు బీ ఫారాలు తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..."బీ ఫారాలు తీసుకున్న ప్రతి అభ్యర్థీ గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి. ప్రజలు, కార్యకర్తల అభీష్టం మేరకే అభ్యర్థులను ఎంపిక చేశాం. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలవాలన్నదే మన నినాదం. 3 పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలి... ఓటు బదిలీ జరగాలి. కొందరు వైసీపీలో సీటు ఇస్తానన్నా తీసుకోకుండా బయటకు వచ్చారు. వైసీపీ నుంచి మంచి వాళ్లను మాత్రమే టీడీపీలోకి తీసుకుని నేను సీట్లు ఇచ్చా.



పార్టీలో కొత్తగా చేరిన వారు పార్టీ లైన్ ప్రకారం నడుచుకోవాలి. ఎన్నికలకు ఇక 22 రోజుల సమయమే ఉంది... ప్రచారానికి 20 రోజులే ఉంది. ఈ 20 రోజులు మీకు ఎంతో కీలకం. నేను ఇప్పటికే 40కి పైగా ప్రజాగళం సభలు నిర్వహించాను. పలు సభలు పవన్ కళ్యాణ్ తోనూ కలిసి నిర్వహించాను. రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం... ప్రతి ఒక్కరూ సంకల్పంతో ముందుకెళ్లండి. లేనిది ఉన్నట్లు... ఉన్నది లేనట్లు చెప్పడంలో జగన్ నేర్పరి. ప్రతిసారీ సానుభూతితో గెలవాలని చూస్తున్నాడు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు రూ.43 వేల కోట్లు అక్రమంగా సంపాదించారని సీబీఐ నిర్ధారిస్తే... దాన్ని నిరూపించుకోకుండా తనపై అక్రమ కేసులు పెట్టారని ప్రచారం చేసుకున్నాడు.

# టీడీపీ కి భారీ షాక్..

- మాలపల్లిలో టీడీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, రాఘవేణమ్మ
- 120 కుటుంబాలు వైఎస్సార్సీపీలోకి చేరిక.
- పార్టీలోకి ఆహ్వానించిన టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి



**మంత్రాలయం, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

కర్నూలు జిల్లా....... మంత్రాలయం మండలం లో టీడీపీ కి భారీ షాక్ తగిలింది. మాలపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, రాఘవేణమ్మ ఆధ్వర్యంలో, మాలపల్లి, సొళ్లహాళి గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అదే విధంగా వి. తిమ్మాపురం గ్రామానికి చెందిన నరసింహా రెడ్డి తన అనుచరులతో దాదాపు 120 కుటుంబాలు టీడీపీ ని వీడి వైఎస్సార్సీపీ లోకి చేరారు. పార్టీలోకి చేరిన నాయకులు, కార్యకర్తలకు టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి, వైఎస్సార్సీపీ నేత లు జి. భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి, రాఘవేణమ్మ దంపతులు మాట్లాడుతూ, మే 13 న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డికి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఎన్. రాఘవేంద్ర రెడ్డికి టీడీపీ బీఫామ్



**మంత్రాలయం, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

మంత్రాలయం నియోజకవర్గం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాధవరం ఎన్. రాఘవేంద్ర రెడ్డికి ఆదివారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు టీడీపీ బీఫామ్ అందజేశారు. ఉండవల్లిలోని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు స్వగృహంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత చేతుల మీదుగా రాఘవేంద్ర రెడ్డి బీఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ఐటీ సెజ్ ఏర్పాటుతో యువతకు ఉద్యోగ అవకాశాలు







**కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

కర్నూలులో ఐటీ సెజ్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని కర్నూలు ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా ఎం. శ్రీహర్ష పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని గౌలి గేరి, ఈసీఎం కాంపౌండ్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఉన్నత చదువులు పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు ఐటీ సెజ్ ద్వారా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. భవిష్యత్ లో కర్నూలు ఐటీ కేంద్రంగా ఏర్పడనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు అండగా బహుజన్ సమాజ్ పార్టీ







- బీఎస్పీ కర్నూలు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గాడి అరుణ్ కుమార్

**కర్నూల్, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

కర్నూల్ నగరంలో ఈరోజు అశోక్ నగర్ , లేబర్ కాలనీ , శ్రీనగర్ కాలనీ , క్రీస్తు సంఘమును, కృపా ప్రార్థన మందిరాలు, ఎరుషలేము మందిరము, ఏ బీ మ్ చర్చిలు, సీఎస్ఐ చర్చిలు, సందర్శించి దైవజనులు, సంఘ పెద్దల ఆశీర్వాదాలు తీసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి గాడి అరుణ కుమార్ మాట్లాడుతూ క్రైస్తవుల హక్కులు కాపాడే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే, ఎందుకంటే రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా ప్రకటించిన బీఎస్పీ పార్టీ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది కాబట్టి క్రైస్తవులు సహోదరి సహోదరులారా ఒకటి గుర్తుంచుకోండి మనం అధికారంలోకి వస్తే నే అన్ని చర్చిలకు రాజ్యాంగబద్ధంగా పరిమిషన్లు ఇస్తాం ఎక్కడైనా సువార్త ప్రకటన చేసుకోవడానికి హక్కులు వస్తాయి, ప్రతి క్రైస్తవ సోదరీ సోదరీమణులు సువార్త ప్రకటించుకునే స్వేచ్ఛ కల్పించబడుతుంది. కర్నూలులో క్రైస్తవ ఆస్తులను కాపాడుకోవాలంటే, బీఎస్పీ అధికారం లోకి రావాలి. క్రైస్తవులారా మణిపూర్ లో జరిగిన హింసాత్మక ఘటనలపై బీఎస్పీ ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమాలు చెసి, క్రైస్తవులకు అండగా నిలిచాము. ఈరోజు మనము స్వేచ్ఛగా జీవించాలంటే రాజ్యాంగం అవసరం కాబట్టి క్రైస్తవులు ముస్లింలు హిందూలు అన్ని మతాలు అన్ని వర్గాలకు అన్ని కులాలు పేద దళితులు బహుజనులు పేద ప్రజలు అందరూ సస్యశ్యామలంగా జీవించాలన్న జీవించే హక్కు కావాలన్నా మనకు రాజ్యాంగం అవసరం. కాబట్టి ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాడి అరుణకుమార్ మన అమూల్యమైన ఓటు వేసి వేయించి మన బంధువుల స్నేహితులకు చెప్పి ఏనుగు గుర్తుకు ఓటేసి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రార్థన. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు %జ.వీ% చంద్రమౌళి , కాశపోవు కేశన్న చురుకు రామాంజనేయులు గారు, సొలమోను , డేవిడ్ వీరేష్ చెల్లా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 22వ తేది నాటికి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, ఏప్రిల్ 21(శ్రీచక్ర) :**

పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన పిఓ, ఎపిఓలు ఏప్రిల్ 22వ తేదిలోపు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులను జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అదేశించారు. ఆదివారం పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై రిటర్నింగ్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ వినియోగం పై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నూతనంగా జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న వారి దరఖాస్తులను ఏప్రిల్ 28వ తేదిలోపు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ద్వారా సేకరించి విజయవాడకి పంపిస్తామన్నారు.. మే 2వ తేదిన విజయవాడకు అన్ని జిల్లాల వారు రావడం జరుగుతుందని, అక్కడ దరఖాస్తులను ఎక్స్చేంజ్ చేసుకోవడం భాగంగా మన జిల్లా దరఖాస్తులను ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఇందుకు సంబంధించి ప్రింటింగ్ పూర్తి అయిన అన్ఫోల్డ్ పోస్టల్ బ్యాలెట్లను వెనక్కు తీసుకొని వచ్చి ఫెసిలిటెషన్ కేంద్రాల వద్ద సంబంధిత ఉద్యోగుల తో ఓటు వేయించడం జరుగుతుందన్నారు..ఓటు వేసిన తర్వాత మళ్లీ మే 10వ తేదిన విజయవాడకు వెళ్లి ఏ జిల్లాకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లను ఆ జిల్లాల కౌంటర్స్ లో ఇచ్చి, అక్కడ మన జిల్లాకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లు తీసుకొని వచ్చి నియోజకవర్గాల వారీగా విభజించి పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తుల కోసం వారి ఓటు ఉన్న నియోజకవర్గంలో ఫెసిలిటెషన్ ఏర్పాటు చేస్తామని అక్కడే వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. మే 3వ తేదిలోపు ఈవీఎం ల కమీషనింగ్ పూర్తి చేయాలన్నారు. 8వ తేది నాటికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా అత్యవసర సర్వీసుల్లో ఉన్న వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు.. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఓటర్ కు ఎస్ఎంఎస్ ద్వారా వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇంకా ఎవరైనా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చెయ్యకపోతే 22వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 17వేల పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయని, అందులో రెండు వేలు బయట జిల్లాల నుండి రావడం జరిగిందన్నారు. అదే విధంగా నియోజకవర్గాల వారీగా ఫెసిలిటేషన్ కేంద్రం, ట్రైనింగ్ ఎక్కడ ఇస్తున్నారన్న వివరాలను తెలియజేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వడానికి, తిరిగి తీసుకువచ్చేందుకు సిబ్బందికి విధులు కేటాయించాలని డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. హోమ్ ఓటింగ్ కు సంబంధించి 22వ తేది చివరి తేదీ కాబట్టి అందుకు తగినట్లుగా వారి నుంచి అంగీకారం తీసుకొని రేపటి లోపు పూర్తి చేయాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో దూసుకోపోతున్న టీడీపీ









- బీసీ ముద్దుబిడ్డ రాఘవేంద్రరెడ్డికి ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి

**పెద్దకడబూరు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తరుపున టిడిపి నేతలు ఇంటింటి ప్రచారంలో దూసుకోపోతున్నారు. ఆదివారం మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సోదరుడు యువనేత రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు, టీడీపీ నాయకులు హనుమంతరెడ్డి, సంజీవయ్య, ఈరప్ప నాయుడు, మాలపల్లి లక్ష్మన్న, సత్యగౌడ్, రామలింగ, రంగన్న, నరసయ్య, జయరాజు, ప్రతి ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీల గురించి వివరించి టిడిపికి ఓటు వేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వాతాతలకు 4 వేల రూపాయలు పించన్ ఇస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి టిడిపి నాయకులపై అక్రమంగా కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. వైసీపీని ఇంటికి పంపించి టీడీపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. మీ బిడ్డ రాఘవేంద్రరెడ్డికి మంత్రాలయం ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వాలని, రాఘవేంద్రరెడ్డి మీకు సేవకుడిగా పని చేస్తారని తెలిపారు. బీసీలందరూ ఐక్యంగా టీడీపీ విజయానికి కృషి చేయాలని, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ఓటమి రుచి చూపిద్దామని హితవు పలికారు.

**టీడీపీ తీర్థం పుచ్చుకున్న మాజీ సర్పంచ్ జయన్న..**

హెచ్ మురవణికి చెందిన వైసీపీ నాయకులు, మాజీ సర్పంచ్ జయన్న వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. జయన్నకు టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. మంత్రాలయం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా మొదటిసారిగా బీసీల ముద్దుబిడ్డ రాఘవేంద్రరెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబు ఎమ్మెల్యే టికెట్ కేటాయించడంతో రాఘవేంద్రరెడ్డి విజయానికి కృషి చేయాలని వైసీపీని వీడి టీడీపీలోకి వెళ్లినట్లు మాజీ సర్పంచ్ జయన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జనార్ధన్, మహబూబ్ బాషా, లాజర్, దేవదాసు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండుటెండలో కొట్టు ఎన్నికల ప్రచార జోరు

**తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

డిప్యూటీ సీఎం, తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్సీపి అభ్యర్థి కొట్టు సత్యనారాయణ ఆదివారం మండుటెండలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కె ఎస్ ఎన్ కాలనీ నుంచి ప్రారంభమైన ప్రచారం మెట్ట ఉప్పరగూడెం తో ముగిసింది. కేఎస్ఎన్ కాలనీ, కొండ్రుప్రోలు, ఎల్. అగ్రహారం, పుల్లయ్యగూడెం, అప్పారావుపేట, వెంకట్రావు పాలెం, గొల్లగూడెం, మోదుగ గుంట, మెట్ట ఉప్పరగూడెం గ్రామాలలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి కొట్టు తో పాటు మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, అప్పడ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు ఎన్నికల ప్రచార రథం పై నిలబడి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఆయా గ్రామాలలోని కూడలి ప్రాంతాలలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి అంటూ జరిగిందంటే అది తన హయాంలోనే జరిగిందన్నారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు కొండ్రుప్రోలు మెట్ట మీద నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించి కెఎస్ఎన్ కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి సరఫరా పైపులైన్లు, వీధిలైట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించానని చెప్పారు. నాటి నుంచి కేఎస్ఎన్ కాలనీ వాసులంతా తనకు అండగా ఉన్నారని ఈ ఎన్నికల్లో కూడా మీరంతా మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఇదే ప్రాంతంలో జగనన్న ఇంటి స్థలాలు కూడా పెద్ద ఎత్తున ఇవ్వడంతో ఈ ప్రాంతమంతా ఒక పెద్ద టౌన్ షిప్ గా అభివృద్ధి చెందుతుంది అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొండ్రుప్రోలు, ఎల్ అగ్రహారం గ్రామాలలో తన హయాంలోనే రోడ్లు నిర్మించామన్నారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలోనూ గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం భవనం, ఆరోగ్య కేంద్రం భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తూ పట్టణాన్ని ఆనుకుని లక్షలాది రూపాయలు విలువైన జగనన్న ఇంటి స్థలాలను ఇవ్వడం




జరిగిందన్నారు. వారందరికీ ప్రభుత్వమే జగనన్న ఇల్లు కూడా నిర్మించింది అన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా, వైయస్సార్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన ఇలా అనేక సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అన్నారు. పుల్లయ్యగూడెం గ్రామానికి నాలుగు వైపులా రహదారి సౌకర్యం కల్పించింది తానేనని మంత్రి కొట్టు గుర్తు చేశారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబం సంక్షేమ లబ్ధి పొందింది అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మీ అందరి సంక్షేమం కోసం సీఎం జగన్ 130 సార్లు బటన్ నొక్కారని మే 13 వ తేదీన జరిగే పోలింగ్ లో మీరంతా జగన్ కోసం రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా తనను, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే ఈలి నాని మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం మళ్ళీ రావడానికి ఇక్కడ కొట్టు సత్యనారాయణ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. అలాగే నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అప్పడ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి, శాంతి భద్రతల కోసం కొట్టును గెలిపించాలని కోరారు. జగనన్న సంక్షేమ పాలనకు అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కొట్టు ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా కొట్టు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథం వస్తుండగా ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు వచ్చి మంత్రి కొట్టుకు స్వాగతం పలికారు. ఆయన వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

మహిళలు హారతులు పట్టారు. ప్రచారం ఆద్యంతం జోరుగా సాగింది. ఈ ప్రచారంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పొనుకుమాటి శేషలత, మండల పార్టీ ప్రెసిడెంట్ జడ్డు హరిబాబు, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్దన్ రావు, గౌడ సంఘం నాయకులు కారింకి వీర్రాజు, వీరమల్లు సుబ్రహ్మణ్యం, సొసైటీల చైర్మన్లు వెలిశెట్టి నరేంద్ర కుమార్, చిక్కాల సత్యనారాయణ, గుమ్మల్ల తాతారావు, వైస్ ఎంపీపీ కట్టా రంగబాబు, మండలం మహిళా ప్రెసిడెంట్ నూనె రాధ నీలపాల రామన్న, ఎంపీటీసీ మర్లపూడి సుబ్బారావు, చీకట్ల మల్లేశ్వరరావు, ఇంకా ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. 3.26 లక్షలు విరాళం





**ద్వారకాతిరుమల, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ముగ్గురు భక్తులు ఆదివారం వేరువేరుగా రూ. 3,26,232 లను విరాళంగా అందజేశారు. అందులో భాగంగా పెదవేగి. మండలం.విజయరాయ్ కు చెందిన దేవినేని వాసవి రూ. 1,25,116 లను, హైదరాబాద్ కు చెందిన కు. కుచ్చోళ్ల సుబ్బలక్ష్మి రూ. 1,00.000 లను ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు . విరాళం బాండ్ పత్రాలను అందించి, శ్రీవారి ప్రత్యేక దర్శన సౌకర్యాన్ని కల్పించారు . అలగే మరొక దాత కామవరపుకోట కు చెందిన ఘంట పవన్ కుమార్. 1,01,116 స్వామివారి నిత్య అన్నదాన కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాతకు సూపరింటిండెంట్ రాజు బాండు పత్రాన్ని అందించారు.



## వైసిపి నుంచి జనసేనలో చేరిన పెదబాబు



**తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

పెంటపాడు మండలం మోంజిపాడు సర్పంచ్ మైలవరపు పెద్దబాబు, ఆయన సతీమణి స్వర్ణలత ఆదివారం వైసీపీకి రాజీనామా చేసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామాలను నిర్వీర్యం చేసిందని ఎన్నో ఆశలతో ప్రజలు పాలకొలను ఎంచుకుంటే గ్రామంలో అభివృద్ధి లేకుండా గ్రామానికి కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను కూడా కాజేసీ ప్రజలకు మంచినీళ్లు అందించలేని పరిస్థితి తీసుకొచ్చింది అన్నారు. ఆ పార్టీలో ఉన్న నాయకులంతా ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నామని బాధను ఓర్చు ఇన్నాళ్లు ఆ పార్టీలో కొనసాగారన్నారు. రాష్ట్ర ప్రజల, గ్రామ ప్రజల అభీష్టం మేరకు వైసీపీ నాయకులంతా కూటమి వైపు చూస్తున్నారన్నారు. పెదబాబుతోపాటు ఎంపీటీసీ నంద్యాల వెంకన్న బాబు, వార్డు సభ్యులు అరుగళ్ల రామకృష్ణ తదితరులు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట గోపి,మారం వెంకటేశ్వరరావు, పై బోయిన రఘు లతోపాటు నియోజకవర్గ నాయకులకు హాజరయ్యారు.

## దెందులూరు అభివృద్ధి చెందాలంటే చింతమనేనిని గెలుపించుకోవాలి

- తేదేపా నేత సంపెంగ వేణుగోపాల తిలక్

**దెందులూరు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**



దెందులూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ను గెలిపించుకోవాలని సీనియర్ రాజకీయ నాయకులు, తెలుగు దేశం పార్టీ నేత సంపెంగి వేణు గోపాల తిలక్ అన్నారు. ఆదివారం ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అనుక్షణం పేదల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ కష్టం వచ్చిన తర్వాత తెలిసిన మరుక్షణం బంధువుల కంటే ముందుండి వారికి కావలసిన అవసరాల తీర్చే మనసున్న మనిషి చింతమనేని ప్రభాకర్ అని ఆయన అన్నారు. ప్రజలు రేపు జరిగే ఎన్నికల్లో చింతమనేని ప్రభాకర్ బారీ మెజారిటీతో గెలుపించేందుకు సిద్ధంగా ఉన్నారని సంపెంగ వేణుగోపాల తిలక్ స్పష్టం చేశారు.

## సృజన గెలుపుతోనే పోలవరం అభివృద్ధి సాధ్యం



**జీలుగుమిల్లి, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

ఇండియా కూటమి అభ్యర్థి గెలుపుతోనే పోలవరం అభివృద్ధి సాధ్యమని జీలుగుమిల్లి మండల ఇండియా కూటమి ప్రకటించింది ఆదివారం పోలవరం ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి దువ్వెలా సృజన ఆదివారం జీలుగుమిల్లి మండల కేంద్రంలోని ఇండియా కూటమి నాయకులను కలిసి ఎన్నికల ప్రచార ప్రణాళికలను సిద్ధం చేశారు ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్న నిర్వాసితులకు న్యాయం జరగాలన్న ఇండియా కూటమి గెలిపించాలని పిలుపునిచ్చారు కేంద్రంలో రాష్ట్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు మతోన్మాది బిజెపితో పొత్తు పొత్తు పార్టీలను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు దేశంలో మతసామరస్యం లౌకిక పార్టీ ఇండియా కూటమితోనే సాధ్యమన్నారు పోలవరం నియోజకవర్గంలో తనను గెలిపిస్తే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామన్నారు ఈ ప్రాంతంలో రైతాంగానికి వ్యవసాయ విద్యుత్ మీటర్లు పెట్టకుండా అడ్డుకుంటామని కార్మికులు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు గత పది సంవత్సరాలలో రాష్ట్రం దిగజారి పోవడానికి బిజెపి పొత్తు తొత్తు పార్టీల కారణమని ఆమె అన్నారు కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం ప్రత్యేక హోదా మీద పెడతామని రాహుల్ గాంధీ అన్నారని తెలిపారు సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు మాట్లాడుతూ సృజన గెలుపు కోసం ఇండియా కోటమి కార్యకర్తలంతా సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు బిజెపి కూటమి నిరంకుశ వైసిపి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు ఇప్పటికే సిద్ధమయ్యారని ఓటుగా మలుచుకునేందుకు ఇండియా కూటమి పక్క ప్రణాళికతో ముందుకెళు తుందని ఆయన అన్నారు ఇండియా కొటమీ అభ్యర్థి సృజన గెలుపుతోనే నిర్వాసితులకు న్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సృజన వెంట వంక నాగరాజు ,సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎన్ వి అప్పారావు ,చిట్టి బొమ్మ కొండలరావు పార్టీ సభ్యులు తెల్లం సంకూర్, తాళ్లూరు సూర్యారావు, దాసరి రామారావు, సుంకవల్లి శేషగిరి తదితరులు ఉన్నారు.

## దెందులూరులో ఈనెల 26న వైయస్ షర్మిల రోడ్ షో



**దెందులూరు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

దెందులూరులో ఈనెల 26న తారీఖున ఏఐసీసీ పిసిసి ఛీఫ్ వైయస్ షర్మిల రెడ్డి రోడ్ షో మరియు బహిరంగ సభలో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి కావూరు లావణ్య ఓ ప్రకటనలో తెలియజేశారు. దెందులూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆలపాటి నరసింహమూర్తి తరపున ప్రచారం నిర్వహించిన అనంతరం ఏలూరులో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహిస్తారని వెల్లడించారు. అలాగే ఈనెల 27వ తారీకున పోలవరంలో బహిరంగ సభలో పాల్గొంటారని రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని ఆమె స్పష్టం చేశారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు

## రాపూరు పట్టణం నందు వైఎస్ఆర్సిపి నాయకులు ఎన్నికల ప్రచారం





**రాపూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**

ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజవర్గం రాపూరు మండలం రాపూరు మేజర్ పంచాయతీ లోని తూర్పు అగిత్త కట్ట 8 వ వార్డ్ నందు రాపూరు పట్టణం వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు బత్తిన పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో బత్తిన పట్టాభిరామిరెడ్డి రాపూరు తూర్పు అగిత్తకట్ట ప్రజలతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వెంకటగిరి నియోజవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డిని మరియు తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తి ని వీరిద్దరని రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డిని మరియు మద్దెల గురుమూర్తిని అఖండ మెజార్టీతో గెలిపించుకుని మరల ఆంధ్ర రాష్ట్ర సీఎంగా జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేద్దాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాదమాల పిచ్చిరెడ్డి, ఏటూరు మురళీమోహన్ రెడ్డి, గుండు రాఘవులు, గౌస్ పీర్, చిన్న మస్తాన్ , కోకిల బాబు, దమ్మాయి రమణయ్య, రాజేశ్వరమ్మ, రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాబు చేతుల మీదగా బి ఫారం అందుకున్న కాకర్ల




**ఉదయగిరి, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం జనసేన భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇరువురు ఆదివారం నాడు అమరావతిలోని మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నివాసంలో ఆయన చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థిగా బి ఫారం అందుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ప్రజల మన్నలు పొంది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల మద్దతుతో అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని రావాలని అన్నారు.

## నేడే కాకర్ల నామినేషన్

**ఉదయగిరి/వింజమూరు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**



ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా సోమవారం నాడు ఉదయగిరి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో నామి నేషన్ దాఖలు చేయనున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా నేడు జరగనున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ భాజపా పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ మద్దతు తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

**ఉదయగిరి/కొండాపురం, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**



ఉదయగిరి నియోజకవర్గం లోని కొండాపురం మండలంలో తూర్పు యర్రాబల్లి గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా స్థానిక గ్రామంలోని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జనసేన యువ నాయకులు ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాలు వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే ఒక్కొక్కరికి 15000 రూపాయలు చొప్పున అమ్మకు వందనం పేరుతో అందించడం జరుగుతుందని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 చొప్పున అందించడం జరుగుతుంది అని అన్నారు. సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అందించడం జరుగుతుంది అని అన్నారు. అన్నదాత 11 ద్వారా ఏడాదికి 20వేల రూపాయలు అందించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి అందించడం జరుగుతుంది అని అన్నారు. ఇంకా మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందిస్తుందని ముఖ్యంగా వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు ఇస్తున్నటువంటి పెన్షన్ 4,000 రూపాయలకు పెంచుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ మూడు నెలలు కూడా కలిపి ఒకేసారి ఏడువేల రూపాయలు అందించడం జరుగుతుంది అని తెలియజేశారు. అందువలన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని అంతేకాకుండా ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తన ట్రస్ట్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు ఆపదలో ఉన్న నియోజకవర్గ ప్రజలకు అభాగ్యులకు ఎందరకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నియోజకవర్గంలో సేవా దృక్పథంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు సొంత నిధులతో వెచ్చించి నిర్వహిస్తున్నారని అలాగే నెల్లూరు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా తన సొంత నిధులతో జిల్లాలో మరియు నియోజకవర్గంలో సుమారు 150 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని అటువంటి మంచి వ్యక్తులను గెలిపించుకోవడం ద్వారా నియోజకవర్గంలోనూ మరింతగా ప్రజలకు మేలు చేసే అవకాశం వస్తుందని అందువలన ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలే కాకుండా ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ అభ్యర్థి తమ సొంత నిధులతో కూడా పలు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నారని అవి నిరంతరం కొనసాగుతాయని అందుకని జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు సంబంధించిన రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్రంలో మళ్లీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు వేముల బాలకృష్ణ , జనసేన మండల కన్వీనర్ ఆకుల వెంకట్, భాస్కర్,అక్బర్ భాషా, వినయ్, సత్యం,వెంకటేశ్వర్లు, తిరుమల వాసు, రాజగోపాల్, సన వెంకటేష్ , మహేష్, రమేష్, తిరుపతయ్య, వెంకటేష్, భద్రి, తేజ, సుధీర్, ప్రశాంత్,హరీష్, మనింద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పందిటి హరీష్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**పామూరు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

వేసవికాలం సందర్భంగా సుమారు 500 మందికి మజ్జిగ పంపిణీ చేసిన ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య మహాసభ పామూరు మండల అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు, టిడిపి పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు పందిటి హరీష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి పామూరు వచ్చే వినియోగదారులకు మండు వేసవి దృష్ట్యా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి శ్రీనివాసులు, పందిటి శ్రీనివాసులు, సొల్లేటి లక్ష్మణ, పానుగంటి చలపతి, గాదంశెట్టి సువర్ణ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉగ్ర నామినేషన్ కార్యక్రమానికి టిడిపి,జనసేన, బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో హాజరవ్వాలి

- **యరగొర్ల రమేష్ ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు**

**పామూరు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**



ఈనెల 24వ తేదీ నామినేషన్ వేయనున్న టిడిపి జనసేన బిజెపి కూటమి ఉమ్మడి కనిగిరి నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని పామూరు మండలం నుంచి ప్రజలు భారీగా హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసిన ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు యరగొర్ల రమేష్. ఈ సందర్భంగా తన నివాసంలో విలేకరులతో మాట్లాడిన ఆయన రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి గెలుపుకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

**రాపూరు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని రాపూరు పట్టణంలోని మద్దెల మడుగు సమీపంలో రాపూరు మండల టిడిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గంగా ప్రసాద్, చెన్ను తిరుపాల్ రెడ్డి, దందోలు వెంకటేశ్వర్ రెడ్డి, కొండ్లపూడి రఘు రెడ్డి, మధు రెడ్డి MMT, పచ్చిగల రత్నయ్య, రవీందర్ రెడ్డి, దూడల పెంచలయ్య, పెంచల స్వామి, చెన్ను పెంచల్ రెడ్డి, రవణమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించాలి

### విస్తృత ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు

**గూడూరు రూరల్, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**





భారతదేశంలో అందివర్గాలకు సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని గూడూరు పట్టణంలో బిజెపి అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపడుతున్నారు. ఆదివారం గుడ్డ ఒకటో పట్టణంలోని తూర్పు వీధి, పూల తోట, బ్రాహ్మణ వీధి, కరణాల వీధి ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎన్టీఆర్ కూటమి తిరుపతి బిజెపిఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావుకు కమలం గుర్తుపై, గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీల్ కుమార్ కు సైకిల్ గుర్తుకే ఓటేసి గెలిపించాలన్నారు. ఇంకా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో పేదలు, రైతులు, యువత, మహిళల అభివృద్ధి ధ్యేయంగా అనేక పథకాలు రూపొందించాలని భవిష్యత్తులో అభివృద్ధిలో ముందుకు పోవాలంటే ఎన్ డి అని గెలిపించాలని కోరారు. డబల్ ఇండియన్ ప్రభుత్వం వస్తేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు దయాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు, వీరి బోయిన వెంకటేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి

శ్రీచక్ర

సోమవారం । ఏప్రిల్ । 22 । 2024
Monday । 22 । April । 2024
email: sreechakratelugu@gmail.com

05


# నామినేషన్ వేస్తున్నా ఆశీర్వదించండి

- నామినేషన్ కు విరివిగా తరలిరావాలి
- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగ మురళి
- ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీ తోగెలిపించాలి
- గూడూరు నియోజకవర్గ వైసిపి అడ్డా కావాలి
- నియోజకవర్గ సమావేశంలో వైసీపీ నాయకులు

**గూడూరు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈనెల 23న నామినేషన్ వేస్తున్నానని నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఆశీర్వదించాలని మేరిగ మురళీధర్ కోరారు. ఆదివారం గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో ఉన్న వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు ఈనెల 23వ తేదీ గూడూరు పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో 8.30 గంటలకి పూజలు నిర్వహించి ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్నామని ఈ కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు విరివిగా తరలి రావాలని కోరారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా వైసిపి ప్రభంజనం కనిపిస్తుందని ఇదే ఉత్సాహంతో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. నామినేషన్ వేయడంతోనే అసలైన యుద్ధం మొదలైందని ఆ యుద్ధంలో విజయం సాధించాలంటే బూత్ స్థాయిలో పటిష్టంగా ప్రణాళికాబద్ధంగా ఫోన్ మేనేజ్మెంట్ చేయాలని వైసిపి సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుండి జరిగిన రెండు ఎన్నికల్లోను జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ జెండా ఎగరేసామని అదే క్రమంలో 2024 లో జరిగే ఎన్నికల్లో కూడా వైసీపీ అభ్యర్థులు గెలిపించి తిరుపతి పార్లమెంటు, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న గురుమూర్తి, మేరిగ మురళీధర్ లను గెలిపించి గూడూరు,తిరుపతి పార్లమెంట్ స్థానాలు వైసీపీ అడ్డగా నిలవాలని అందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమ కార్యక్రమాలే వైసీపీ విజయానికి సోపానాలున్నారు. గూడూరు పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ వస్తుందన్నారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి నాసి న నాగులు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో నమ్మకం, నయవంచకుల మధ్య జరిగే ఎన్నికలని ఆ ఎన్నికల్లో నయవంచకులకు ప్రజలు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అందించి ప్రజల గుండెల్లో ఉన్నారని ఆ ప్రజలే ఆయనకు అండని ఆ ప్రజల ఓట్లతో జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు. పట్టణ వైసిపి అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేరిగ మురళీధర్ ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించి పంపారని ఆయనను భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కి కానుకగా అందిద్దాం అన్నారు. గూడూరు రూరల్ పార్టీ అధ్యక్షులు ,మల్లు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఇచ్చిన హామీలను నూరు శాతం మన పరిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. గూడూరు నియోజకవర్గంలో ప్రజలు ఎమ్మెల్యే గా మేరిగ మురళీధర్ ను, ఎంపీగా గురుమూర్తిని భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,కోట చిట్టమూరు, వాకాడు, మండల పార్టీ అధ్యక్షులు సంపత్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రంజన్ రెడ్డి, మహేందర్ రెడ్డి,వాయు గండ్ల నాగరాజు, తాళ్లూరు శ్రీనివాసులు, కొట్టు ఉదయ్ కుమార్, గూడూరు ఎంపీపీ గురవయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.



## మాజీ సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన మారం రెడ్డి, శ్రీధర్ రెడ్డి



**కోట, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) :**

మాజీ సీఎం చంద్రబాబు నాయుడు గూడూరు వద్ద చిల్లకూరు క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న వరగలి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన హెలిఫ్యాడ్ వద్ద కోట మండలం దొరువు కట్ట గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా గూడూరు డివిజన్ స్థాయిలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన రాసిన సునీల్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా టిడిపి పార్టీకి కృషి చేస్తానని నారా చంద్రబాబు నాయుడుకి తెలిపారని చెప్పారు.

# శీతాకాలంలో చల్లని నీళ్లతో స్నానం చేస్తున్నారా?

చలికాలం వచ్చిందంటే చాలా మంది తలస్నానం చేయడానికి ఇష్టపడరు. కొందరు ఏడాది పొడవునా చల్లటి నీళ్లతో స్నానం చేస్తుంటారు. కానీ చలికాలం వచ్చిందంటే కాస్త గోరువెచ్చని నీళ్లతో స్నానం చేయడం బెటర్ అంటున్నారు నిపుణులు.కాస్త చిన్న వయసు వారు 15 డిగ్రీల సెల్సియస్ వద్ద కూడా చాలా మంది చల్లటి నీటితో స్నానం చేయవచ్చు. కానీ వృద్ధాప్యం సమీపించేవారు చలికాలంలో చల్లటి స్నానం చేయడం హానికరం. చలికాలంలో తలపై చల్లటి నీరు పోసుకోవడం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. చలికాలంలో చల్లని నీళ్ల స్నానం బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని మరింత పెంచుతుందట. తలపై చల్లటి నీరు పోసుకోవడం వల్ల రక్తనాళాలు కుంచించుకుపోయి రక్తపోటు ఒక్కసారిగా పెరుగుతుంది. అలాగే మెదడులోని ఉష్ణోగ్రతను నియంత్రించే అడ్రినలిన్ హార్మోన్ వేగంగా విడుదలవుతుంది. ఇలాంటి పరిస్థితిలో బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వయసు పెరిగే కొద్దీ మెదడు కణాలు కూడా బలహీనపడతాయి. అటువంటి పరిస్థితిలో రక్తపోటు పెరిగితే ధమనులలో రక్తం గడ్డకట్టడం, మెదడు సిర పగిలి రక్తస్రావం అవడం జరుగుతుంది. ఇలా జరిగితే ఒక్కోసారి మరణం కూడా సంభవిస్తుంది. అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం, ఊబకాయం వంటి సమస్యలతో బాధపడేవారికి ఈ సీజన్‌లో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉంది.




మీ వయసు 60కి దగ్గరగా ఉంటే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని నివారించడానికి, చల్లని నీళ్లకు బదులుగా గోరువెచ్చని నీళ్లలో స్నానం చేయాలి. తొలుత పాదాలను తడి చేసుకుని, ఆ తర్వాత నీళ్ళు శరీరంపై పోసుకోవాలి. శీతాకాలంలో బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని నివారించడానికి క్రమం తప్పకుండా యోగా చేయాలి. ఎక్కువ సీజనల్ పండ్లు, కూరగాయలు తినాలి. ప్రాసెస్ చేసిన అధిక కొవ్వు పదార్థాలను తినడం నివారించాలి. శరీరం వెచ్చగా ఉండటానికి ఉన్ని దుస్తులను ధరించాలి.

# ఈ వస్తువులను రహస్యంగా దానం చేస్తే చాలు అంతులేని సంపద మీ సొంతం?

మామూలుగా దానధర్మాలు చేయడం వల్ల ఎన్నో రకాల ఫలితాలు లభిస్తాయని పండితులు చెబుతూ ఉంటారు. మనకు ఉన్నంతలోనే వస్త్రదానం, అన్నదానం, డబ్బు దానం లాంటివి చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని చెబుతూ ఉంటారు.అందుకే ఆలయాల దగ్గర గుడి నుంచి బయటికి వచ్చేటప్పుడు బిక్షాటన చేసే వాళ్లకు డబ్బులను ఇస్తూ ఉంటారు. కేవలం ఆలయాల దగ్గర మాత్రమే కాకుండా రోడ్డుపై ఎక్కడైనా బిక్షాటన చేసే వాళ్ళు అలాగే పేద ప్రజలకు దానధర్మాలు చేయడం చాలా మంచిది. మనం ఏ ధర్మం చేసినా ఫలితం మనకే కాదు మన తర్వాతి తరానికి కూడా దక్కుతుందని పెద్దలు చెబుతారు. అయితే, హైందవ ధర్మంలో సాధారణ దానాల కంటే రహస్యంగా చేసే గుప్త దానాలకే ఎక్కువ ప్రాధాన్యం ఉంది. మనం దానం చేసే విషయం దానం చేస్తున్న విషయం ఎవరికీ చెప్పకుండా రహస్యంగా దానం చేయడం వల్ల మరిన్ని మంచి ఫలితాలు కనిపిస్తాయని చెబుతున్నారు. కొందరు దానం చేసి పదిమందికి చెప్పుకుంటూ చాలా గొప్పగా గర్వంగా ఫీల్ అవుతూ ఉంటారు. అలా చేయడం వల్ల దానం చేసిన ఫలితం కూడా దక్కదు. కానీ రహస్యంగా దానం చేయడం వల్ల దురదృష్టం కూడా అదృష్టంలా మారి లక్ష్మీ అనుగ్రహం తప్పక కలుగుతుంది. మరి అలా ఎటువంటి వస్తువులను రహస్యంగా దానం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. వేసవికాలంలో పండ్లను రహస్యంగా దానం చేయడం వల్ల మంచి జరుగుతుంది. అయితే కట్ చేసిన పండ్లను కాకుండా ఫ్రెష్ గా దొరికే పండ్లను తీసుకొని పేదలకు బిక్షాటన చేసే వాళ్లకు దానం చేయడం మంచిది. సంతానం కావాలనుకునే వారు వేసవిలో రహస్యంగా పండ్లను దానం చేయాలి. అదేవిధంగా వేసవికాలంలో మంచినీటిని దానం చేయడం వల్ల దాహం తీర్చినట్లు అవుతుంది. దాంతో భగవంతుడి అనుగ్రహం తప్పకుండా కలుగుతుంది. భగవంతుడు సంతోషించి మీపై కరుణ కటాక్షాలు చూపుతాడు. వేసవి కాలంలో మట్టి కుండ లేదా శీతల పానీయం దానం చేయాలి. ఇది చాలా పుణ్యాన్ని ఇస్తుంది. మన సంస్కృతిలో బెల్లం దానం చేయడానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. రహస్యంగా బెల్లం దానం చేయడం వల్ల జాతకంలో సూర్యుని స్థానం బలపడుతుంది. ఎండాకాలంలో శనగలు తినడం మంచిది. అటువంటి పరిస్థితిలో, వేసవి కాలంలో శనగలను రహస్యంగా దానం చేస్తే రెట్టింపు ఫలితం దక్కుతుంది. దీనితో పాటు, ఒక వ్యక్తి జాతకంలో బృహస్పతి స్థానం బలహీనంగా ఉంటే, అతను శనగలను రహస్యంగా దానమివ్వాలి. అటువంటి పరిస్థితిలో, పెరుగును రహస్యంగా దానం చేయడం కూడా ఈ సీజన్‌లో శుభప్రదంగా పరిగణిస్తారు. తియ్యటి పెరుగు రహస్యంగా దానం చేయడం ద్వారా జాతకంలో శుక్ర గ్రహం స్థానాన్ని బలోపేతం చేస్తుంది.

# వెజ్ ఖుస్కా పులావ్‌ను ఇలా చేయండి..



**రుచి అద్భుతంగా ఉంటుంది..!**

వెజ్ ఖుస్కా పులావ్.. ఈ పులావ్ చాలా రుచిగా ఉంటుంది. ఒక్కసారి రుచి చూస్తే మళ్లీ ఇదే కావాలంటారు. వీకెండ్స్ లో, స్పెషల్ డేస్ లో ఈ పులావ్ ను తయారు చేసి తీసుకోవచ్చు.ఈ పులావ్ ను తయారు చేయడం చాలా సులభం.వంటరాని వారు, మొదటిసారి చేసే వారు ఎవరైనా దీనిని సులభంగా తయారు చేసుకోవచ్చు. ఎంతో రుచిగా, కమ్మటి వాసనతో ఉండే ఈ వెజ్ ఖుస్కా పులావ్ ను ఎలా తయారు చేసుకోవాలి.. తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**వెజ్ ఖుస్కా పులావ్ తయారీకి కావల్సిన పదార్థాలు..**

నెయ్యి –3 టేబుల్ స్పూన్స్, దాల్చిన చెక్క – ఒక ఇంచు ముక్క, లవంగాలు –4, యాలకులు –4, అనాస పువ్వు –1, జాజికాయ – పావు ఇంచు కంటే కొద్దిగా తక్కువ, జీలకర్ర –ఒక టీ స్పూన్, బిర్యానీ ఆకు – 1, సోంపు గింజలు – ఒక టీ స్పూన్, తరిగిన పచ్చిమిర్చి –3, తరిగిన ఉల్లిపాయ – 1, అల్లం వెల్లుల్లి పేస్ట్ –ఒక టీ స్పూన్, పసుపు – పావు టీ స్పూన్, కారం –ఒక టీస్పూన్, తరిగిన టమాటాలు – 2, గరం మసాలా – అర టీ స్పూన్, ఉప్పు –తగినంత, పెరుగు – అర కప్పు, తరిగిన కొత్తిమీర– అర కట్ట, తరిగిన పుదీనా –ఒకచిన్న కట్ట, గంట పాటు నానబెట్టిన బాస్మతీ బియ్యం –ఒక కప్పు, నీళ్లు – ఒక కప్పు.

**వెజ్ ఖుస్కా పులావ్ తయారీ విధానం..**

ముందుగా కుక్కర్ లో నెయ్యి వేసి వేడి చేయాలి. తరువాత మసాలా దినుసులు, జీలకర్ర, సోంపు గింజలు వేసి వేయించాలి. తరువాత పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. ఉల్లిపాయ ముక్కలు వేగిన తరువాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వేయించాలి. తరువాత పసుపు, కారం వేసి కలపాలి. తరువాత టమాట ముక్కలు వేసి మెత్తగా అయ్యే వరకు వేయించాలి. టమాట ముక్కలు మెత్తబడిన తరువాత గరం మసాలా, ఉప్పు వేసి కలపాలి. తరువాత పెరుగు వేసి కలపాలి. దీనిని నూనె పైకి తేలే వరకు వేయించిన తరువాత కొత్తిమీర, పుదీనా వేసి కలాలి. తరువాత బియ్యం వేసి రెండు నిమిషాల పాటు పెద్ద మంటపై కలుపుతూ వేయించాలి. తరువాత నీళ్లు పోసి కలపాలి. తరువాత కుక్కర్ మూత పెట్టి పెద్ద మంటపై ఒక విజిల్ వచ్చే వరకు ఉడికించి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. దీనిని 20 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తరువాత అంతా కలుపుకుని సర్వ్ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఎంతో రుచిగా ఉండే వెజ్ ఖుస్కా పులావ్ తయారవుతుంది. దీనిని నేరుగా తిన్నా కూడా చాలా రుచిగా ఉంటుంది. ఈ విధంగా తయారు చేసిన వెజ్ ఖుస్కా పులావ్ ను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**